# పదాలు

61. రూపం ఆధారంగా ఆంధ్ర పదములను ఎన్ని రకాలుగా వర్గీకరించొచ్చు?

జ. రెండు

62. న కారమును ఏమంటారు?

జ. ద్రుతం

63. ప్రత్యయాత్మకం, ఆగమాత్మకం, అవ్యయాత్మకంగా ఉండే వర్ణమును ఏమంటారు?

జ. ద్రుతం

64. ద్రుత ప్రకృతికము కానిది ?

జ. పట్టి

65. న కారం చివరగా ఉండే పదాలను ఏమంటారు?

జ. ద్రుత ప్రకృతికం

66. 'ఒల్లనియెడ మరిగిపోవునది' ఏది?

జ. ద్రుతం

67. ద్రుత ప్రకృతికములు కాని శబ్దములను ఏమంటారు?

జ. కళలు

68. చేతన్, రాముడు, హయము, అక్కట పదాల్లో కళలకు చెందని పదం?

జ. చేతన్

69. వ, వూ, వొ, వో లు ఏ భాషలో మొదట ఉండవు?

జ. తెలుగు

70. వ్యుత్పత్తి ఆధారంగా ఆంధ్రపదములు ఎన్ని విధములు?

జ. ఐదు

71. సంస్కృత ప్రాకృత తుల్యంబగు భాషను ఏమంటారు?

జ. తత్సమము

72. ప్రాతిపదికలో చిన్న మార్పులు మాత్రమే జరిగి ఏర్పడే పదాలు?

జ. తత్సమాలు

73. సంస్కృత ప్రాకృతములతో సమానమైన భాషని ఏమంటారు?

జ. సంస్కృత సమం, ప్రాకృత సమం, తత్సమం

SAKSHI

74. తత్సమములకు మరో పేరు?

జ. ప్రకృతి

75. సంస్కృత ప్రాకృత భవంబగు భాషను ఏమంటారు?

జ. తద్భవం

76. వర్ణాదేశ, వర్ణాగమ, వర్ణవ్యత్యయ, వర్ణ లోపాదుల వల్ల మారే పదాలనేమంటారు?

జ. తద్భవం

77. సంస్కృత, ప్రాకృతాల నుంచి పుట్టిన భాషను ఏమంటారు?

జ. సంస్కృత భవం, ప్రాకృతభవం, తద్భవం

78. చన్ద్రః అనే పదం చందురుడుగా మారడాన్ని ఏమంటారు?

జ. వర్ణవికర్ష

79. తద్భవము నకు మరో పేరు?

జ. వికృతి

80. త్రిలింగ దేశ వ్యవహార సిద్ధంబగు భాషను ఏమంటారు?

జ. దేశ్యము

81. కాళేశ్వరం, శ్రీశైలం, అమరారామం, ద్రాక్షారామాల్లో త్రిలింగములో లేనిది?

జ. అమరారామం

82. ఇతర భాషలనుంచి తెలుగు భాషలోకి వచ్చి చేరిన పదాలను ఏమంటారు?

జ. అన్యదేశ్యం

83. ఆట, రోజు, ఊరు, పేటల్లో దేశ పదం కానిది?

జ. రోజు

84. కలం, ఇస్త్రీ, దుకాణంల్లో అన్యదేశ పదం?

జ. అన్నీ

85. లక్షణ విరుద్ధమైన భాషని ఏమంటారు?

జ. గ్రామ్యం

86. వస్తాడు, తెచ్చేని, వచ్చేటివాడుల్లో కావ్యాల్లో ప్రయోగించడానికి అర్హత లేని పదం?

జ. వాటిలో ఏపదానికి అర్హతలేదు

87. గ్రామ్యములను ఎలా విభజించొచ్చు?

జ. నింద్య గ్రామ్యం, అనింద్యగ్రామ్యం

88. కటకంతుడు, కపిలగడ్డము, జీవగట్టిల్లో అనింద్య గ్రామ్యం?

జ. అన్నీ

89. ప్రాణ గొడ్డము అనే పదాన్ని ప్రయోగించిన కవి ?

జ. తిక్కన

90. కావ్యాల్లో ప్రయోగించిన వ్యాకరణ విరుద్ధమైన పదాలను ఏమంటారు?

జ. అనింద్యగ్రామ్యం

91. నన్నయ ప్రయోగం వల్ల అనింద్యమైన గ్రామ్యపదాలు?

జ. కటకంతుడు, కపిల జడలు, కపిల గడ్డము

92. అచ్చతెలుగు అనే పదాన్ని మొదట వాడిన కవి?

జ. కేతన

93. పదాలను 5 రకాలుగా వర్గీకరించింది ఎవరు?

జ. కేతన

94. తెలుగుకు తెలుగులో వచ్చిన మొదటి వ్యాకరణ గ్రంథం?

జ. ఆంధ్రభాషా భూషణం

95. తెలుగుకు సంస్కృతంలో వచ్చిన వ్యాకరణ గ్రంథం?

జ. ఆంధ్ర శబ్ద చింతామణి

96. అచ్చతెనుగును సహజాంధ్రదేశ్యంగా మార్చి దేశ్యోద్భవం అని పేర్కొన్న కవి?

జ. విన్నకోట పెద్దన

97. విన్నకోట పెద్దన రచించిన వ్యాకరణ గ్రంథం?

జ. కావ్యాలంకార చూడామణి

98. నన్నయ తన ఆంధ్రశబ్ద చింతామణిలో పదాలను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?

జ. నాలుగు

99. అచ్చతెలుగు పదాలకు ఉదాహరణ?

జ. జల్లెడ, చదరంగం, ఎలుక

100. ఆర్యవ్యవహారంబుల దృష్టంబు గ్రాహ్యంబు అని చెప్పిన వ్యాకర్త?

జ. చిన్నయసూరి

SAKSHI